క్లుప్తంగా

ఉత్సాహంగా పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు

పోడూరు: క్రీస్తు బోధనలు అనుసరించడం ద్వారా సమాజంలో శాంతి, ప్రేమ గుణాలు పెంపొందుతాయని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. స్థానిక జీవముగల దేవుని ప్రార్థనా మందిరంలో సోమవారం పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, పాస్టర్లు పాల్గొన్నారు.

నేడు లక్ష్మీపాలెంలో 'గడపగడపకు'

యలమంచిలి: లక్ష్మీపాలెంలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, మధ్యాహ్నం కొంతేరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు సోమవారం తెలిపారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికుల ధర్నా

పాలకొల్లు సెంట్రల్: మునిసిపల్ పర్మినెంట్, కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 27 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయనున్నట్లు సీఐటీయూసీ సభ్యుడు నెక్కంటి సుబ్బారావు అన్నారు. సోమవారం స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేసి మునిసిపల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రికి సమ్మె నోటీసు ఇచ్చారు. పారిశుధ్య కార్మిక సంఘాల నాయకులు ధనాల శ్రీనివాసు, అల్లం దుర్గారావు, రౌతు రాము పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద అన్నదానం

నరసాపురం: స్థానిక ట్యాక్సీస్టాండ్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం అన్నదానం నిర్వహించారు. అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెన్నేటి సురేష్, మాలమహానాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర నాయకుడు పెట్టెం ముత్యాలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సిర్రా రాధాకృష్ణ, తెన్నేటి శేఖర్ పాల్గొన్నారు

లా నేస్తంపై హర్షం

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ లా నేస్తం పథకంలో యువ న్యాయవాదులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక సహాయం విడుదల చేయడం వల్ల వృత్తిలో నిలబడడానికి ఎంతో దోహదపడుతుందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది కుంచిలపల్లి వినిస్టన్‌బాబు అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి యువ న్యాయవాదులకు సోమవారం వైఎస్సార్ లా నేస్తం నిధులు విడుదల చేయడంతో కోర్టు ఆవరణలో యువ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. లీగల్ సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వడ్లపాటి ఆనందరాజు, మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కోట చంటియ్య, పాలకొల్లు మండల లీగల్ సెల్ అధ్యక్షుడు భావన సునీల్, సీనియర్ న్యాయవాదులు బండి సుందర రామమూర్తి, కత్తుల సత్యనారాయణ, ఆకుల సుబ్రహ్మణ్యం, బొద్దుపల్లి శ్రీనివాస్, మహిళా న్యాయవాదులు కె ఆశాజ్యోతి, రాపాక హిమబిందు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రోత్సాహం

మొగల్తూరు: ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి అన్నారు. సోమవారం కాళీపట్నం పడమరలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 50 రోజులు పాటు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం యువతకు అవసరమైన క్రీడా సామగ్రిని యువతకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవురు ఆదినారాయణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగ నాగముని, వేగి బాబి, కవురు ఏడుకొండలు, కవురు సుబ్రమణ్యం, తన్నీడి గిరి, రేవు నారాయణమూర్తి, పాలా రాంబాబు, అల్లూరి రంగరాజు, కైలా సుబ్బారావు, కవురు సత్యనారాయణ, కొల్లాటి రాంప్రసాద్ పాల్గొన్నారు.

క్రిస్మస్ ఆరాధన పండుగ

పాలకొల్లు అర్బన్: క్రైస్తవులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక రాయితీలు కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగుకు కృషి చేస్తున్నారని రాష్ట్ర క్రిష్టియన్ కార్పొరేషన్ చైర్మన్ మేడిది జాన్సన్ అన్నారు. పాలకొల్లు మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం వడలివానిపేటలో గల త్రియేక దేవుని సంఘం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ ఆరాధన పండుగలో ఆయన పాల్గొని దైవ సేవకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌యూఆర్‌పి మినిస్ట్రీస్ (నరసాపురం) డైరెక్టర్ రెవ.జి సామ్యూల్ జాన్సన్ క్రిస్మస్ ప్రాధాన్యతను వివరించారు. సామ్యూల్ జాన్సన్‌ని సంఘ పాస్టర్లు సత్కరించారు. విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ పి ప్రసాద బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎలీమ్ స్కూల్ డైరెక్టర్ రాపాక రత్నరాజు, హెబ్రోన్ ఛారిటీస్ డైరెక్టర్ జల్లి సాగర్ ప్రకాశం, త్రియేక దేవుని సంఘం పాస్టర్ గొల్ల రాజబాబు, పాస్టర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కేఎంఎస్ కృష్టాఫర్, ఐ సెయింట్‌పాల్, అధ్యక్షుడు పుచ్చకాయల ప్రభుదాసు, విశ్వాసులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు

పోడూరు: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో సంక్షేమ పథకాలు ఇంటింటికీ వెల్లువలా అందుతున్నాయని మండల కన్వీనర్ పితాని చిన్నా అన్నారు. పెనుమదం సచివాలయం-1 పరిధిలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాలు, లబ్ధి వివరాలను ప్రదర్శించారు. సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సభలో మండల కన్వీనర్ చిన్నా, ఎంపీపీ సబ్బితి సుమంగళిసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రికార్డుస్థాయిలో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగనన్నదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లు మురళి, బొద్దు బాబి, ఎస్.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కె.సీతారామరాజు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

పాలకొల్లు అర్బన్: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి ఘన విజయం అందించాలని పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు కోరారు. పాలకొల్లు మండలం వరిధనం సచివాలయం వద్ద సోమవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వరిధనం, పెదమామిడిపల్లి గ్రామాలకు రూ.10.85 కోట్లు సంక్షేమం అందించిన సీఎం జగన్‌ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. పెదమామిడిపల్లి సర్పంచ్ యాండ్ర గోపి, మాజీ సర్పంచ్ చీర్ల ధర్మరాజు, నోడల్ అధికారి కేఎం వైభవతి, సచివాలయ కార్యదర్శి కొత్తపల్లి రమణ, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వర్ధనపు మోహనరావు, యాండ్ర జయబాబు, మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, పార్టీ జిల్లా కార్యదర్శి కొండేటి రవి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు ఏనుగుపల్లి చంద్రశేఖర్, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


యలమంచిలి: కనకాయలంకలో రైతులకు భూమి పట్టాలు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీహరి గోపాలరావు


పోడూరు: పెనుమదంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న పితాని చిన్నా, నాయకులు


పాలకొల్లు అర్బన్: వరిధనంలో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న పెదమామిడిపల్లి ఉపసర్పంచ్ యాండ్ర గోపి

సంక్షేమ పాలన జగనన్నకే సాధ్యం

యలమంచిలి: సంక్షేమ పాలన జగనన్నకే సాధ్యమని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. కనకాయలంక గ్రామ సచివాలయం వద్ద సోమవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయం దగ్గరవుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తాయని, వారి మాటలను విశ్వసించవద్దని ఆయన కోరారు. ప్రజలంతా మళ్లీ వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోపెట్టి రుణం తీర్చుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కనకాయలంక, పెదలంక గ్రామాల్లో 138 మంది రైతులకు మంజూరైన డీ ఫాం పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ముందుగా కనకాయలంకలో ఈ నాలుగున్నరేళ్లలో ప్రత్యక్ష నగదు బదలీలో 25 పథకాల ద్వారా రూ.14,89,69,588 కోట్లు, పరోక్ష నగదు బదలీలో మరొక 8 పథకాల ద్వారా రూ.5.67,79,616 కోట్లు, గ్రామాభివృద్ధికి రూ.2.22,14,000 కోట్లు, మొత్తం రూ22,79,63,204 కోట్లు ఖర్చు చేసినట్లు వివరిస్తూ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రగతి నివేదిక బోర్డులను గోపి ప్రారంభించారు. సెంటర్లో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వలవల ప్రసాద్ వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ మండల జేసీఎస్ కన్వీనర్ ఓదూరి భాస్కరరావు నాయకులు చిల్లే రవి, పులి సుబ్రహ్మణ్యం, పులి కాశీ విశ్వేశ్వర కేశవమూర్తి, ఎన్నాబత్తుల సుధీర్, దిద్దే ప్రభాకర్, వలవల నరసింహమూర్తి, సింధూరపు గణపతి, పులి గోపాలం, ఉచ్చుల స్టాలిన్, కల్యాణం గంగాధరరావు, గుర్రాల వెంకట్రావు, వీరా ఉమాశంకర్, మోకా ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

పెనుమంట్ర: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని వైఎస్సార్ సీపీ మహిళా మండల అధ్యక్షురాలు, మార్టేరు-1 ఎంపీటీసీ సభ్యురాలు కర్రి అనురాధా జోగిరెడ్డి అన్నారు. నత్తారామేశ్వరం సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు రూ. 29.25 కోట్లు ప్రభుత్వం అందించిందని, రూ.31.55 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఇవన్నీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు కృషి ఫలితమేనని ఆమె అన్నారు. సోమవారం నత్తారామేశ్వరం గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలను ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. సర్పంచ్ వెలగల ధర్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో శ్రీరంగనాథరాజును తిరిగి గెలిపించుకోవడం ద్వారా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేయడానికి గ్రామస్తులంతా సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ముందుగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును గరువు సర్పంచ్ ముదునూరి నాగరాజు ప్రారంభించారు. పార్టీ జెండాను వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కర్రి రామలింగేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు, మండల సచివాలయ కన్వీనర్ కొవ్వూరి చిన్నారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ మల్లిడి కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.


నత్తారామేశ్వరంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మండల మహిళా అధ్యక్షురాలు కర్రి అనురాధ

క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు

పాలకొల్లు అర్బన్: క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించిన యువత ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ పొందవచ్చని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మేడిది జాన్సన్ చెప్పారు. పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం శివారు మామిడిగుంట వైఎంసీఏ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీల్లో పాల్గొని క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి రూ.40వేలు నగదును అనాకోడేరు దాస్ టీం గెలుచుకుంది. ద్వితీయ బహుమతి బేతపూడి శ్రీను టీంకి రూ.30వేలు, తృతీయ బహుమతి నెల్లూరు సైనిక కుటుంబం టీమ్‌కి రూ.20వేలు, నాల్గవ బహుమతి అల్లూరు తేజ ఫ్రెండ్స్‌కి రూ.15వేలు, 5వ బహుమతి పశ్చిమ గోదావరి జిల్లా బల్లిపాడు టీమ్‌కి రూ.12వేలు, ఆరవ బహుమతి కమతం వారిగూడెం టీమ్‌కి రూ.10వేలు, 7వ బహుతి వైఎంసీఏ మామిడిగుంట యూత్ గెలుపొందారు. బెస్ట్ ఎఫెన్స్‌గా నవీన్, బెస్ట్ డిఫెన్స్‌గా ప్రసాద్ బహుమతులు అందుకున్నారు. విజేతలకు పిల్లి శ్యాంబాబు, యండావు రాజన్‌బాబు, సోడదాసి శ్రీధర్, రాపాక సామ్యూల్‌రాజు, జాలెం సరోజిని, ఉల్లంపర్తి గమానియేలు. పాలపర్తి లాల్‌రోషన్ విరాళంతో నగదు బహుతులు అందజేశారు. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, వైస్ ఎంపీపీ పడవల సునీల్‌బాబు, మేడిది జాన్‌డేవిడ్‌రాజు, ఎం మైఖేల్‌రాజు, మాజీ సర్పంచ్ తోటె మార్టిన్ లూథర్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కార్తీక పూజలు

మొగల్తూరు: కార్తీకమాసం ఆఖరి సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మొగల్తూరు శివాలయానికి సామీపంలోని కాలువలో స్నానం చేసి కార్తీక దీపాలను వదలి ఆలయానికి తరలి వచ్చారు. పేరుపాలెంలోని చంద్ర మౌళేశ్వర స్వామి ఆలయం, ముత్యాలపల్లిలోని భువనేశ్వరీ సమేత ముక్తేశ్వరస్వామి ఆలయం, కాళీపట్నంలోని కాళికేశ్వర స్వామి ఆలయాలు వేకువ జాము నుంచి భక్తుల రాకతో కిటకిటలాడాయి.

భక్తి శ్రద్ధలతో కార్తీక మాస పూజలు

నరసాపురం: కార్తీకమాసం ఆఖరి సోమవారం కావడంతో భక్తులు తరలివచ్చి శివాలయాల్లో పూజలు చేశారు. వశిష్ఠ గోదావరి వలంధర్‌రేవులో తెల్లవారుజాము నుంచి భక్తుల రద్దీ నెలకొంది. కపిలమల్లేశ్వరస్వామి ఆలయం, అమరేశ్వరస్వామి ఆలయం వద్ద రద్దీ నెలకొంది. ఈ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

పెనుమంట్ర: కార్తీకమాసం ఆఖరి సోమవారం మాస శివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని వివిధ శైవక్షేత్రాలలో స్వామివారికి అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమ పూజలు , దీపోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జుత్తిగలో ఉమా వాసుకి రవి సోమేశ్వరస్వామి, నత్తారామేశ్వరంలోని రామలింగేశ్వరస్వామి, ఆలమూరులోని పార్వతి సమేత విశ్వేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, దీపోత్సవం నిర్వహించారు.


మొగల్తూరు: స్థానిక శివాలయంలో అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు


పెనుమంట్ర: ఆలమూరులో విశ్వేశ్వరస్వామికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు


నరసాపురం: వశిష్ట గోదావరి వలంధర్ రేవులో పూజలు చేస్తున్న భక్తులు


పెనుగొండ: సిద్ధాంతంలో కేదారేశ్వరునికి లక్ష దీపోత్సవం

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

యలమంచిలి: ప్రతి మనిషికి ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. ఇలపకుర్రు శివాలయంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా నిర్వహించిన లక్ష బిల్వార్చనలో ఆయన పాల్గొన్నారు. లక్ష బిల్వార్చనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అగస్త్యేశ్వరస్వామికి ఘనంగా రుద్రాభిషేకం

పోడూరు: పెనుమదంలో ఉమా అగస్త్యేశ్వరస్వామికి సోమవారం మహారుద్రాభిషేకం, విశేషపూజలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు అల్లు మురళి, పద్మావతి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

కేదారేశ్వరునికి లక్ష దీపోత్సవం

పెనుగొండ: కార్తీక సోమవారం పురస్కరించుకొని సిద్ధాంతం వశిష్టా గోదావరి తీరంలోని కేదారీ ఘాట్‌లోని కేదారేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నక్కావారి పాలెంకు చెందిన కోటిపల్లి సుబ్బారావు, మణి దంపతుల ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మామిడిశెట్టి వెంకటేశ్, ఆలయ ఈవో డి పుష్పభాను పర్యవేక్షించారు.

లక్ష కుంకుమార్చన

కరుగోరుమిల్లిలోని పార్వతీ సమేత కొమర లింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం లక్ష కుంకుమార్చన నిర్వహించారు. మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు లింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ఇన్‌చార్జి ముత్యాల నాగేశ్వరరావు, సర్పంచ్ బోడపాటి బుల్లియ్య ముత్యాల జగ్గారావు, ఈఓ రామచంద్రమూర్తి పాల్గొన్నారు.

ఆచంట రామేశ్వర స్వామి ఆలయంలో

ఆచంట రామేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు పోటెత్తారు. మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ కోట సరోజని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి బుద్ధావతారంరాజు విశేష కృషి

పాలకొల్లు సెంట్రల్: కాస్మో క్లబ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి బుద్ధావతారంరాజు చేసిన కృషి మరువలేనిదని మాజీ ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు అన్నారు. స్థానిక క్షత్రియ కళ్యాణ మండపంలో సోమవారం వారం రోజులు క్రితం మృతి చెందిన సీహెచ్ బుద్ధావతారంరాజు సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాంధీరాజు మాట్లాడుతూ బుద్ధావతారం రాజు వయస్సు 80 ఏళ్ల వయస్సులోనూ ఉత్సాహంగా టెన్నిస్ ఆడేవారని అన్నారు. బుద్ధావతారం రాజు జాతీయ స్థాయిలో సింగిల్, డబుల్స్‌లో సీనియర్ టెన్నిస్ పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచి మన పాలకొల్లు పేరు ప్రఖ్యాతలను కీర్తి శిఖరాలకు ఎక్కించారన్నారు. బుద్ధావతారంరాజు జ్ఞాపకార్థం ఆయన పేరున టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, క్షత్రియ సంక్షేమ సేన అధ్యక్షుడు భూపతిరాజు విశ్వనాథరాజు, కేఎస్‌పీఎస్ వర్మ, కె రామరాజు, కనుమూరి రామకృష్ణంరాజు, వేగేశ్న రంగరాజు, బోణం నరసింహారావు, వంగా నరసింహారావు, ఏవి రమణారావు, సిహెచ్ సత్యనారాయణరాజు పాల్గొని బుద్ధావతారం రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.


సంతాప సభలో మాట్లాడుతున్న గాంధీ భగవాన్‌రాజు

పంట నష్టం అంచనాల సర్వేలో అధికారులు నిమగ్నం

మొగల్తూరు: మిచాంగ్ తుపాను కారణంగా నష్టపోయిన రైతుల వివరాలు సేకరిస్తున్నామని వ్యవసాయాధికారి రహీమ్ తెలిపారు. మొగల్తూరు మండలంలో సుమారు 1,198 ఎకరాల్లో సార్వా సాగు చేపట్టగా తుపాను కారణంగా ఇప్పటి వరుకు సుమారు 400 ఎకరాలు నీట మునిగి రైతులు నష్టపోయినట్లు అంచనాకు వచ్చామన్నారు. మిచాంగ్ తుపాను కారణంగా రైతులు గట్టెక్కారని అనుకుంటున్న సమయంలో ఈనెల 16న బంగాళాఖాతంలో మరో వాయుగుండం ఏర్పడి తుపానుగా మారుతుందని ప్రసార మాద్యమాల్లో వార్తలు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందిస్తున్నామన్నారు. వాయుగుండం ఏర్పడి తుపానుగా మరితే ఈనెల 21 నుంచి 25వ తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే హెచ్చరికల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ముందస్తు సూచనలు అందజేస్తున్నామన్నారు.


రామన్నపాలెం చేను మునిగిన రైతులకు సూచనలు అందచేస్తున్న ఏవో రహీమ్

తుపాను బాధిత రైతులందరికీ పరిహారం

పెనుగొండ: మిచాంగ్ తుపానులో నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుందని ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య అన్నారు. సోమవారం ఆచంట మండలం వల్లూరు, మండలంలోని పలు గ్రామాల్లో పంటచేలను పరిశీలించారు. సొసైటీ చైర్మన్ నారిన వెంకట కృష్ణ(బాలు), వీఆర్వో నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ రాయితీని కౌలు రైతులకు అందించాలి

ప్రభుత్వం అందించే రాయితీని కౌలు రైతులకు అందించే విధంగా రైతులు సహకరించాలని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. కొడమంచిలి రైతు కమ్యూనిటీ భవన్‌లో భూయజమానులు, కౌలు రైతులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. సొసైటీ అధ్యక్షుడు కె. సత్యనారాయణ, ఏట పాల్గొన్నారు.


వల్లూరులో వరిచేలను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ లావణ్య

రైతులకు అండగా ఉంటాం

పెనుగొండ: మిచాంగ్ తుపానుతో నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తారని, ఎవరూ అధైర్య పడవద్దని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం ఆచంటలో చెమ్మ చెరువు, కాపుల పాలెంలో నేలనంటిన వరిచేలను ఆయన పరిశీలించారు. రైతు భరోసా కేంద్రాల పరిధిలో దెబ్బతిన్న పంటలను నమోదు చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా నియోజకవర్గ స్థాయిలో సమావేశం నిర్వహించి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం తూర్పుపాలెంలో నియోజకవర్గ వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించి నష్ట పరిహార నమోదులో పారదర్శకంగా వ్యవహరించి, రైతులకు అండగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


ఆచంటలో వరిచేలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

ప్రతి మహిళా శక్తివంతం కావాలి

స్వయం శక్తితో మహిళలు ఆర్థికంగా నిలవాలన్న ఆకాంక్షతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అండగా నిలుస్తున్నారని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం తూర్పుపాలెంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వైఎస్సార్ క్రాంతి పథం, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పేద ఎస్సీ, ఎస్టీ మహిళల ఉన్నతికి మంజూరైన ఆటోను ఆచంట మండలం కొడమంచిలికి చెందిన యల్లమెల్లి బేబీకి అందించారు. సర్పంచ్‌లు సీతారామ్, బోడపాటి బుల్లియ్య, ఏపీఎం సతీష్, ఆచంట ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం , సాకా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వలంటీర్లతోనే పారదర్శకంగా సంక్షేమం

పెనుగొండ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమం వలంటీర్లు లబ్ధిదారులకు పారదర్శకంగా అందించడంలో ముఖ్యభూమిక వహించారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం తూర్పుపాలెంలో నిర్వహించిన వలంటీర్ల సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి వలంటీరు నిబద్ధతతో వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), పోడూరు జడ్పీటీసీ గుంటూరిపెద్దిరాజు, మండల కన్వీనర్లు నల్లిమిల్లి వేణుప్రతాపరెడ్డి, సాక సుబ్రహ్మణ్యం, పెన్మెత్స విశ్వనాథరాజు, తిక్కిరెడ్డి పవన్ కుమార్, కుడిపూడి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


తూర్పుపాలెంలో వలంటీర్ల సమావేశంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

క్రీస్తు బోధనలు శాంతిని చాటుతున్నాయి

క్రీస్తుబోధనలు ప్రపంచంలో శాంతిని చాటుతున్నాయని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం ఆచంట కాపుల పాలెంలో నూతన క్రీస్తు ప్రార్థన మందిర ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. క్రిస్టియన్ మైనారిటీ సెల్ చైర్మన్ మేడిది జాన్సన్, దైవ జనులు తిమోతి రాజు, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మట్టా ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.